విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, ఆగష్టు 05 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 291


## రాష్ట్రపతితో మోదీ, అమిత్‌షా

## సమావేశం వెనుక కారణం ఇదేనట



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించనున్నారనేప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ధ్రువీకరించింది. అయితే ఈ సమావేశాల వెనుక కారణం ఏమిటనేది మాత్రం స్పష్టం చేయలేదు.అమిత్‌షా తన కసరత్తులో భాగంగా పలువురు బీజేపీ నేతలు, అప్పటి జమ్మూకశ్మీర్ రాష్ట్ర బీజేపీ చీఫ్‌లతో సమావేశమైనట్టు కూడా చెబుతున్నారు. ప్రధానమంత్రి మోదీ సైతం మంగళవారంనాడు ఎన్డీయే ఎంపీలతో కీలక సమావేశం జరుపనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 5న 370వ అధికరణ రద్దు యానివర్శిరీ కావడంతో ఆరోజు కీలక ప్రకటన ఏదో ఉండవచ్చని, ముందస్తు కసరత్తులో భాగంగానే కీలక సమావేశాలు జరుగుతున్నాయని ఊహాగానాలు వెలువడుతు న్నాయి.కాగా, ఈనెల మొదటి రెండు రోజుల్లో జమ్మూకశ్మీర్ బీజేపీ మాజీ చీఫ్ సత్ పాల్ శర్మ, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తాలతో అమిత్‌షా సమావేశమయ్యారు. ఆల్ జమ్మూ అండ్ కశ్మీర్ షియా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్ రజా అన్సారి సైతం సోమవారంనాడు అమిత్‌షాతో సమావేశమయ్యారు.ఢిల్లీలో వరుస సమావేశాల నేపథ్యంలో ఆగస్టు 5న కీలక ప్రకటన వెలువడే అవకాశాలపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. దీనిపై రిటైర్డ్ ఆర్మీ అధికారి, రచయిత కన్వల్ జీత్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి కోసం ఎన్నో విలువైన ప్రాణాలను కోల్పోయామని, ఆ కారణంగా ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని అన్నారు. శాంతి పునరుద్ధరణ ప్రక్రియ కొనసాగుతున్నందున్న పరిస్థితి మొత్తం సానుకూలమయ్యేంత వరకూ వేచిచూడాలని, హడావిడి నిర్ణయం మంచిది కాదని చెప్పారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారనే బలమైన ఊహాగానాలు వస్తున్న విషయం నిజమేనని జియోపొలిటికల్ విశ్లేషకులు ఆర్తి టికూ సింగ్ అన్నారు. అయితే మరో విచిత్రమైన వాదన కూడా వినిపిస్తోందని, కశ్మీర్, జమ్మూను వేరు చేసి రెండు వేర్వేరు రాష్ట్రాలుగా గుర్తిస్తారనే ప్రచారం ఒకటి ఉందని, అదే జరిగితే ఇంతకంటే వినాశకర పరిణామం మరొకటి ఉండదని వ్యాఖ్యానించారు.

## అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే

### ప్రాజెక్ట్ నిర్మాణం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లలో సైతం పగుళ్లు వచ్చాయన్నారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సైతం లోపాలున్నాయని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. వీటిలో ప్లానింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలున్నాయని తేలిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్టల నిర్మాణంపై విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో స్పష్టం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు సహా అనేక మందిని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించిందని తెలిపారు. 16 నెలల విచారణ అనంతరం 665పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేశారని చెప్పారు. ఈ కమిషన్ రిపోర్ట్‌పై అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేశామన్నారు. ఊరు,పేరుతోపాటు చివరకు అంచనాలు సైతం మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందని తెలిపారు. అభిప్రాయాలు, సూచనలు సైతం తీసుకుంటామని పేర్కొన్నారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రజా ప్రతినిధులకు ఈ కమిషన్ నివేదిక అందజేస్తామన్నారు. అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్ప వచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరం నివేదికపై ఆరోపణలు

## బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం



**హైదరాబాద్, ఆగస్ట్ 04:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ అందించిన నివేదికతో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. ఈ నివేదికపై ముగ్గుర ఉన్నతాధికారులతో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ సైతం తన నివేదికను సోమవారం జరిగిన కేబినెట్ ముందు ఉంచింది. దీంతో రాష్ట్ర రాజకీయం మరింత వేడెక్కింది.అయితే ఈ రెండు నివేదికల్లో బీఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ పేరు పేరు అత్యధిక సార్లు పేర్కొన్నారు. అంతేకాకుండా.. లక్షల కోట్ల రూపాయిలతో ఈ ప్రాజెక్ట్ నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేశారంటూ ఇప్పటికే అధికార, విపక్ష పార్టీ బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌పై నిప్పులు చెరుగుతున్నారు.అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అందులోభాగంగా అంటే మంగళవారం తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ఇవ్వనున్నారు. రేపు మధ్యాహ్నం 12.00 గంటలకు ఆయన ఈ ప్రెజెంటేషన్ ఇవ్వను న్నారు. ఇక ఈ ప్రెజెంటేషన్‌ను అన్ని నియోజ కవర్గాల్లో.. బహిరంగంగా ప్రదర్శించాలని పార్టీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కు కర్త, కర్మ, క్రియ అంతా కేసీఆరే అంటూ ఇప్పటికే ఓ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇంకోవైపు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. 650 పేజీలతో ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తే.. దీనిపై ఏర్పాటైన కమిషన్ 60 పేజీలకు అందులోని సారాన్ని కుదించింది.

## టీచర్ల సర్దుబాటులో

## పైరవీల రాజ్యం

**హైదరాబాద్:** సిద్దిపేట జిల్లాలో 13 మంది ఉపాధ్యాయులను టీచర్ల సర్దుబాటులో మరో పాఠశాలకు వెళ్లకుండా ఉపాధ్యాయ సంఘాలు చక్రం తిప్పాయి. పలుకుబడి కలిగిన ఉపాధ్యాయ సంఘం నేతలు ఈ 13 మంది టీచర్లను మరోచోటికి కదలకుండా నిలువరించినట్టు ప్రచారం జరుగుతున్నది. ఇలాంటి వింతలు, విచిత్రాలు బోలెడు జరిగినట్టు విద్యాశాఖలో ప్రచారం జరుగుతున్నది. మిగులు టీచర్ల సర్దుబాటు ప్రక్రియలో పైరవీలు.. రాజకీయ ఒత్తిడులు పనిచేశాయి. ఉపాధ్యాయ సంఘాలు చక్రం తిప్పాయి. ఇక డీఈవోలు సంఘాల నేతలు చెప్పినట్టు తలూపారు. టీచర్ల సర్దుబాటులో పైరవీల రాజ్యం.

## కేసీఆర్‌కు షాక్

## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ సర్కార్ షాక్ ఇచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా సిట్ ఏర్పాటు యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఇటీవల కాళేశ్వరం ఇచ్చిన రిపోర్ట్‌లో దోషిగా కేసీఆర్ పేరుని అధికారులు ప్రస్తావించారు. కేసీఆర్ ఇచ్చిన అదేశాల మేరకే తాము పనిచేసినట్లు అధికారులు విచారణలో చెప్పినట్లు తెలుస్తోంది. అయితే... ఈనెల మూడో వారంలో 3 రోజులపాటు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట జరిగిన అవినీతి, అక్రమాలపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు.కేసీఆర్ ఏం చేస్తారు కాళేశ్వరం రిపోర్ట్ పై కేసీఆర్ ఎలా స్పందిస్తారనే దానిపై తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా తాము ముందుకు వెళ్తామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటికే అటు ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆందోళనగా ఉన్న కేసీఆర్.. ఇటీవల హరీష్ రావు, కేటీఆర్ తో సమావేశం అయ్యారు. కాళేశ్వరం రిపోర్ట్, పార్టీ అంతర్గత సమస్యలపై చర్చలు జరిపారు. ఇక.. త్వరలో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు తెలుస్తోంది. మరి ఈ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా? లేదా అనేది వేచి చూడాలి.

## ములుగు అభివృద్ధికి

## అటవి శాఖ గ్రీన్ సిగ్నల్



**ములుగు, ఆగస్టు 4:** తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీ శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది. 30 పడకల ఆస్పత్రి..జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు.తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు నిర్ణయంతో మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తనకు మద్దుతు తెలిపిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనాల మనసుల్లో నుంచి తుడిచిపెట్టాలేరని సీతక్క ప్రతిఘటించారు.

## రాహుల్ గాంధీ భారత


### వ్యతిరేక మనస్తత్వం బయటపడింది



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతను సర్వోన్నత న్యాయస్థానం మందలించింది. నిజమైన భారత దేశ పౌరుడు అయితే ఇలాంటి వ్యాఖ్య చేసి వుండేవారు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాకు బదులుగా పార్లమెంట్‌లో ఆయా అంశాలను ఎందుకు మాట్లాడలేదని నిలదీసింది. అయితే, సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిరాధాఅమైన వాదనలు చేసినందుకు సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించిందన్నారు. వేల చదరపు కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా సైన్యం ఆక్రమించిందని రాహుల్ చేసిన ప్రకటన దేశానికి హానికరమని.. మన సాయుధ దళాల నైతికతను తగ్గిస్తుందన్నారు. ఇలాంటి నిరాధారమైన ప్రకటనలు చేయొద్దని రాహుల్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. అయినా తమ మాట వినడం లేదన్నారు.

## ఏపీలో ఉచిత బస్సు

### ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ



**అమరావతి, ఆగస్టు 4:** ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఏపీలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా జీరో టికెటింగ్ విధానం ఉంటుందని మంత్రి రాంప్రసాద్ చెప్పారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్‌లలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు.

## హైదరాబాద్‌లో


## కుండపోత వర్షం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, మధురానగర్, బోరబండ, యూసుఫ్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, మెహదీపట్నం, లంగర్‌హౌస్, కార్వాన్, గోల్కొండ, జియాగూడ ప్రాంతాల్లో వర్షం పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్, మాదాపూర్ కూకట్‌పల్లి, హైదర్‌నగర్, వివేకానందనగర్, హిమాయత్‌నగర్, కోఠి, సుల్తాన్ బజార్, బషీర్‌భాగ్, కాప్రా, చందానగర్, మూసాపేట, బేగంపేట, మల్కాజ్‌గిరి, కాప్రా, ముషీరాబాద్, మెహదీపట్నం, గోషామహల్, మలక్‌పేట, చార్మినార్, సరూర్‌నగర్, గాజులరామారం, తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కేవలం గంట నుంచి గంటన్నర సమయంలోనే కుండపోత వర్షం పడింది.కుత్బుల్లాపూర్ పరిధిలోని మహదేవ పురంలో 10.7, కూకట్‌పల్లి రాజీవ్‌గృహకల్ప లో 8.2, ద్వారకానగర్ 8.7, ఆదర్శనగర్ 6.8, మూసాపేట 7.1, బాలానగర్ 7.5, రహమత్ నగర్ 6.6, యూసుఫ్‌గూడ 10.2, అమీర్‌పేట మైత్రివనంలో 8.3, ఖైరతాబాద్ 8.8, వెంకట్రావ్‌నగర్ కాలనీ 77.7, ఆసిఫ్‌నగర్‌లో 7.5, ఖైతరా బాద్‌లో 7.9, నాంపల్లి ఎల్‌బీ స్టేడియం పరిసరాల్లో 6.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలతో హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పలుచోట్ల వర్షం నీరు నిలిచిపోయింది.

## కాళేశ్వరం ప్రాజెక్టులో

### అక్రమాలకు కేసీఆరే బాధ్యుడు



**కాళేశ్వరం:** కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణాల గతప్రభుత్వం అనుసరించిన విధివిధానాలు, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన పూర్తి నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నివేదికలోని వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలకు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికలో పొందుపరచిందని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ మొదలుకుని నిర్మాణం, నిర్వహణ వైఫల్యాలకు, అక్రమాలకు కారకులెవరనే అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావు ప్రధాన బాధ్యులని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని నిపుణులు సూచించినప్పటికీ.. ఉద్దేశపూర్వకంగా వారి నివేదికను తొక్కిపెట్టారని కాళేశ్వరం కమిషన్ తేల్చింది. ప్రజాధనం దుర్వినియోగానికి కారణమైన కాళేశ్వరం బోర్డు అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలని సూచించింది.ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ మండిపడ్డారు. కేబినెట్ సమావేశం అనంతరం కొంతమంది నేతలు అరెస్టులు జరిగే అవకాశముందని.. అయిన ఆందోళపడవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు.

## బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ

### - ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు రాజీనామా




**హైదరాబాద్:**అవినీతి ఆరోపణలు, వరుస విచారణలతో సతమతమవుతున్న బీఆర్ఎస్ పార్టీకి తాజాగా మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెం దిన కీలక నేతలు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పంపించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న గువ్వల బాలరాజు రాజీనామా గులాబీ పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది.గువ్వల బాలరాజు రాజీనామా వెనుక ఉన్న కారణాలపై పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా.. చడిచప్పుడు చేయకుండా ఆయన పార్టీని వీడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు, మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణలతో గువ్వల బాలరాజు భేటీ అయిన తర్వాతే ఈ రాజీనామా నిర్ణయం వెలువడింది. ఈ పరిణా మాల నేపథ్యంలో.. ఆయన ఈ నెల 9న బీజేపీలో చేరతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్‌లో కష్టకాలంలో కీలక నాయకులు పార్టీని వీడటం ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చే అవకాశం ఉంది.అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా రాజీనామా గువ్వల బాలరాజు బాటలోనే అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయనకు బదులుగా విజయుడికి అలంపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతోనే అబ్రహం పార్టీతో సంబంధాలు తెంచుకుంటున్నారని అప్పట్లోనే ప్రచారం జరిగింది.

# భూ భారతి చట్టం ద్వారా జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో

**- నా యొక్క భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం లభించిందని తాటికొండ లక్ష్మి**
**- తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.**



**మెదక్ ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం ప్రజావాణి హాల్లో శంకరంపేట మండలం చెన్నంపేట గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి 01 ఎకరం 25 కుంటలు భూమికి సంబంధించిన ధరణిలో ఉన్న సమస్యలను భూ భారతి చట్టం ద్వారా నివృత్తి చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రేత్యేక చొరవ తీసుకున్నారు ఈరోజు ప్రజావాణి హాల్లో తాడికొండ లక్ష్మికి తన భూమికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్నవారికి ధరణి సమస్యను పరిష్కరించి భూ భారతి నిబంధనలను అనుసరిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా నిజమైన హక్కుదారులకు భూమిని చెందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ధరణిలో ఉన్న సమస్యను పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్న కలెక్టర్ గారికి తాటికొండ లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 16 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు

**మెదక్ ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా





పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. డి. వి. శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# ప్రజావాణి కార్యాక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.





**మెదక్ అగస్తులు మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** 111 మంది దరఖాస్తుల స్వీకరణ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెంది న 111 మంది తమ సమ స్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. భూ సమస్యలు -32, పింఛన్లు -10 ఇందిరమ్మ ఇండ్లు- 12 ఇతర సమస్యలు -57 గా ఉన్నాయి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అ ధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్‌డి శ్రీనివాసరావు. సంబంధిత ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవం, కరణం నర్సింలు

**చేగుంట ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ రోజు చేగుంట మండల కేంద్రం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం లో ఏకగ్రీవంగా జరిగాయని ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రామాయంపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్ తెలిపారు. అధ్యక్షునిగా కరణం నర్సింలు,ఉపాధ్యక్షులుగా నారాయణరెడ్డి,షబ్బీర్ ఉన్నీస,ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్,కోశాధికారిగా మహిపాల్ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ గా మ్యాకల చక్రపాణి,కార్యదర్శిగా సత్యనారాయణ,కార్యనిర్వహక కార్యదర్శిగా వీరమని,ప్రచార కార్యదర్శిగా రాజేశ్వర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారని వారు తెలిపారు.మండల అధ్యక్షునిగా ఎన్నికైన కరణం నర్సింలు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి 2006 నుండి ఇప్పటివరకు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న0దుకు ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదులు అని,ఈ మూడు సంవత్సరముల పీరియడ్ లో సంఘ భవనం ముందు ఖాళీ



స్థలం లో అందరి సహాయ సహకారాలతో 4 కమర్షియల్ షటర్లు కట్టిస్తామని,విశ్రాంత ఉద్యోగులకు అన్ని వేళల అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని అన్నారు.జిల్లా అధ్యక్షులు జగదీశ్చంద్ర మాట్లాడుతూ చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘ కమిటీ రాష్ట్రం లోనే ఆదర్శ ప్రాయమని పది సంవత్సరాల క్రితం సంఘ భవనాన్ని నిర్మించుకున్న ఖ్యాతి వీరికి దక్కుతుం దని,వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మండల కేంద్రం లో స్వంతంగా భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని,వీరి ఐక్యమత్యం అందరికీ ఆదర్శప్రాయమని,ప్రతిసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అన్ని మండలాల్లో సాధ్యం కాదని వీరిని ఆదర్శంగా తీసుకొని అన్ని మండలాల్లో ఏకగ్రీవం అయ్యేటట్టు చూడాలన్నారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, ఉపాధ్యక్షులు కామిశెట్టి రాములు,ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్,కోశాధికారి గోలీ కుమార్,కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

# షీటీం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ






**చేగుంట ఆగస్టు 4మెదక్ టుడే న్యూస్** చేగుంటలో మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో నందు తూప్రాన్ సబ్ డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో పొక్సో కేసుల గురించి సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తూప్రాన్ డిఎస్పీ జె నరేందర్ గౌడ్, మరియు జి చైతన్యకుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ చేగుంట పిఎస్,మరియు షీ టీం బృందం సభ్యులు శ్రీనివాస్,గంగామణి, స్వరూప రాణి, అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్కు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ,విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది

# పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి తొమ్మిది మంది అరెస్ట్, రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

**మెదక్.. కొల్చారం మండలం ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు రంగంపేట్ గ్రామ పరిధిలోని అరిగే రమేష్ ఫామ్ హౌస్ లో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం చేసి వారి వద్ద నుండి రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు మరియు 04 ద్విచక్ర



వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.నిందితుల వివరాలు:1) అరంట సురేష్ జానయ్య 2)మండపతి వీరబాద్రం మల్లప్ప 3)ఆకుల లింగం నారాయణ 4) బట్టి జీవయ్య లింగయ్య 5) శితం భూమయ్య లింగం 6) మన్నే జంగం పెంటయ్య 7) ఊరడి సత్యం రాములు 8)మన్నే రాజా గౌడ్ వీర గౌడ్ 9)బైజమొల్ల శేఖర్ మల్లయ్య

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మెదక్ జిల్లా, చిన్న శంకరంపేట. ఆగస్టు 04 (మెదక్ టుడే)** గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జీకే కంపెనీ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... జీకే వైర్ కంపెనీ సమీపంలో నాగసిద్ధవ్వకు చెందిన బీడు భూమిలో ఒక గుర్తు తెలియని మతిస్థిమితం లేని మగ వ్యక్తి (35-40 సంవత్సరాలు) లభించగా చిన్న శంకరంపేట పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన మగ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే శంకరంపేట ఆర్ పోలీసు వారికి ఫోన్ నెంబర్8712657937 మరియు8712657894 నెంబర్లకు సమాచారం అందించవలసిందిగా కోరారు.



# వ్యక్తి కనబడుటలేదు

**- మందు బస్తాలు తెస్తానని వెళ్లిన వ్యక్తి ఇప్పటివరకు ఇంటికి రాలేదు**

**చేగుంట ఆగస్టు 4 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండలం కర్ణంపల్లి గ్రామానికి చెందిన గ్యాదర్ కొమురయ్య తండ్రి రాజయ్య వయసు 50 సంవత్సరములు కులము యాదవ వృత్తి వ్యవసాయం తేదీ 20 /07/2025 నాడు చేగుంటలో మందు బస్తాలు తెస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు అప్పటినుండి వారి కుటుంబ సభ్యులు చుట్టు పక్కల బంధువుల దగ్గరకు వెళ్లి వెతికిన ఇప్పటివరకు అతని ఆచూకీ లభించలేదు. అతను ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు తెలుపు రంగు షర్టు నలుపు రంగు ప్యాంటు ధరించినాడు. అతని ఎత్తు 5.7 చామన చాయ రంగు కలదని అతను భార్య గ్యాదరి ఎల్లవ్వ వయసు 50 సంవత్సరములు ఈరోజు చేగుంట పిఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించడం జరిగినది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి : కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**పెన్‌పహాడ్, ఆగస్టు 04 :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని, సాధించే దిశగా కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ జడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, తాసీల్దార్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలుగు మీడియం పదో తరగతి బయో సైన్స్ క్లాస్‌ని విద్యార్థులతో కలిసి విన్నారు. అలాగే ఇంగ్లిష్ మీడియంలో పదో తరగతి విద్యార్థులను ఇంగ్లిష్ సబ్జెక్టు పై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపాధ్యాయులతో సమావేశమై బోధనాభ్యసనాల తీరుపై సమీక్షించారు. అనంతరం కేజీబీవీని సందర్శించి, విద్యా బోధన, భోజనం సౌకర్యం, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిలోని కూరగాయలు, ఆయిల్, పప్పును పరిశీలించారు. తాజా కూరగాయలతో పాటు నాణ్యమైన సరుకులను మాత్రమే వంటకి ఉపయోగించాలని నిర్వాహకులకు సూచించారు.

# మందు బాబులకు గుడ్ న్యూస్



**అమరావతి, ఆగస్ట్ 04:** రాష్ట్రంలో మద్యం పాలసీ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఆధారంగా ఈ కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనుంది.మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమనే విధంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో అల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించ వచ్చునని భావిస్తుంది. అంటే.. మద్యం కారణంగా పేదల ఇళ్లు, ఒళ్లు గుల్లా కాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో బార్లలో కూడా గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లు..ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అడుగులు వేస్తుంది. దీంతో అల్కాహాల్ పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15 శాతం, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30 శాతం రిజర్వేషన్ వారికి కల్పించాలని నిర్ణయించారు. ప్రజల ఆరోగ్యం అయితే స్పెషలిస్టుల అవసరాలతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆకాంక్షల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిజర్వేషన్లు కల్పించాలంటూ వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

# నెల్లూరు జిల్లా వరికుంటపాడులో పోలీసుల దాష్టీకం

**నెల్లూరు జిల్లా:** వరికుంటపాడులో పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. పని చేసుకుంటున్న ఓ గ్రామస్థుడిని విచారణ పేరుతో బలవంతంగ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో ఆ వ్యక్తికి గుండెపోటు వచ్చింది.నెల్లూరు జిల్లా: వరికుంట పాడులో మైనింగ్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ఓ గ్రామస్థుడిపై పోలీసుల దురుసు ప్రవర్తన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మండలానికి చెందిన షేక్ పీరయ్య అనే వ్యక్తిని, విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కి బలవంతంగా తరలించిన పోలీసుల ప్రవర్తన వల్ల, అతడు గుండెపోటుకు గురయ్యాడు. మైనింగ్ వద్దు గ్రామమే ముద్దు అనే కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్న పీరయ్య, ఇటీవల మూడు రోజులుగా ఎస్పై ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.సోమవారం ఉదయం పీరయ్య పొలంలో పని చేస్తున్న



సమయంలో పోలీసులు వచ్చి అతన్ని విచారణ పేరుతో స్టేషన్‌కి తీసుకెళ్లారు. అయితే, టాబ్లెట్ కూడా వేసుకోనివ్వకుండా బలవంతంగా తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్‌లోకి తీసుకెళ్లిన కొద్ది సేపటికే పీరయ్య తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలాడు. గుండెపోటుతో పడిపోవడంతో 108 అంబులెన్స్ ద్వారా తొలుత ప్రాథమిక చికిత్స, అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పీరయ్యపై పోలీసుల వేధింపులను తీవ్రంగా ఖండించిన మైనింగ్ వ్యతిరేక జేఏసీ, ఇది ప్రజాస్వామ్యంపై తీవ్ర దాడిగా పేర్కొంది. గ్రామస్తులను ఇలా భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమని మండిపడ్డారు. ఇక ఈ ఘటన నేపథ్యంలో వరికుంటపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కి చేరుకొని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎరువుల కొరత రైతులకు దక్కని న్యాయం

**ఎన్టీఆర్ జిల్లా:** ఒకవైపు ఎరువుల కొరత.. మరోవైపు లభించని గిట్టుబాటు ధర.. ఇంకోవైపు అందని ఆర్థిక సహాయం.. ఇలా అన్ని వైపులా రైతాంగం నష్టపోతూనే ఉన్నారని ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుదేవినేని అవినాష్ విమర్శించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పిన ఎన్డీఏ నేతలు నట్టేట ముంచారని ఆరోపించారు. జిల్లా రైతాంగానికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తలతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కు సోమవారం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈసందర్భంగా దేవినేని అవినాష్మాట్లాడుతూ జిల్లాలో సంవత్సర కాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ, రైతులు సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కలెక్టర్ కు చెబితే ఆయనకే ఈ సమస్యలు తెలియకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టించిందనీ, రైతులు పండించిన పంటలు రోడ్డు మీద పోసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎంతో ముఖ్యమైన ఎరువులను దళారుల నుంచి బ్లాక్ లో కొనాల్సిన దుస్థితి వచ్చిందన్న ఆయన చంద్రబాబు



రైతులను నట్టేట ముంచుతున్నాడన్నారు. వైసీపీ చెప్పిన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, రైతుల కోసం ఎక్కడికైనా వెళ్లి పోరాడతామని హెచ్చరించారు.ఎమ్మెల్సీ మొండితోక కరుణ్ కుమార్ మాట్లాడుతూ యూరియా అనేది రైతులకు ఎంత ఉపయోగమో కలెక్టర్ కి వివరించామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమి అమలు కావటం లేదన్నారు. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అందరూ గమనిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర ఇస్తామని మాట తప్పారనీ, ఏ రైతు కూడా ఆనందంగా లేరు,, గిట్టుబాటు ధర కల్పించటం లేదన్నారు. వైసీపీ హయాం లో ప్రతి రైతుకు న్యాయం జరిగిందన్న ఆయన ఈ ప్రభుత్వం రైతును దగ చేస్తుందన్నారు.ఎంత యూరియా సప్లై చేయాలో బఫర్ స్టాక్ లేదనీ, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీరు ప్రవర్తన మార్చుకోకపోతే రైతుల తరపున పోరాటం చేస్తామన్నారు. రైతుల నుంచి ఒక్క కంప్లైంట్ రాలేదని కలెక్టర్ చెప్పటం దారుణమన్నారు. కలెక్టర్ తో కూడా ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తుందనీ, యూరియా దళారుల ద్వారా వెళ్తుంది.. దమ్ముంటే చర్యలు తీసుకోడంటూ ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లాది విష్ణుతో పాటు పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలలో ఏఐపై మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలు సరికాదు : టీటీడీ చైర్మన్


**తిరుమల:** గంటలోనే తిరుమల శ్రీవారి దర్శనం అసంభవమని వ్యాఖ్యనించిన మాజీ సీఎస్, టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం పై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏఐ టెక్నాలజీకి స్వస్తి పలకమని చెప్పడాన్ని ఖండిస్తు న్నట్లు తెలిపారు. ఏఐ టెక్నాలజీపై అవగాహన లేకుండా మాట్లాడడం బాధాకరమని అన్నారు.వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో సామాన్య భక్తుల సమస్యలపై టీటీడీ దృష్టిని సారించిందని పేర్కొన్నారు. టీటీడీ దాతల సహాయంతో ఉచితంగా చేస్తున్న పనిని వృథా అనడం సరికాదన్నారు. భక్తులు షెడ్లు, కంపార్ట్‌మెంట్లలో పడిగాపులు కాయడం మంచిదా అంటూ ప్రశ్నించారు.కాగా ఆదివారం ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏఐ ద్వారా సామాన్య భక్తులకు రెండు



మూడు గంటల్లో దర్శనం అసంభవమని ఆయన స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీ ఉపయోగించినా శీఘ్రదర్శనం కష్టమేనని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న విధానానికి మించి శ్రీవారి దర్శనంలో వైకుంఠం క్యూకాంప్లెక్స్‌ల మార్పు చేసే అవకాశం లేదని తెలిపారుతిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కోసం టీటీడీ ధనాన్ని వృథా చేయడం మంచిది కాదని హితవుపలికారు. అమలు సాధ్యం కాని ఆలోచనలకు స్వస్తి పలకాలని టీటీడీకి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. దీనికి బదులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టిసారించాలని సూచించారు.

# పవన్ కల్యాణ్ ప్రయోగం సక్సెస్

## ఏనుగుల మందను తరిమేసిన కుంకీ ఏనుగులు



**చిత్తూరు జిల్లా** :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నో ఏళ్ల సమస్యకు చెక్ పెట్టారు.. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమై ంది. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కట్టడి చేసి తిరిగి అడవిలోకి తరిమేశారు. చిత్తూరు, తిరుపతి, అల్లూరి, మన్యం జిల్లాల్లో ఏను గులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. అడవుల వైపునకు తరిమి వేయగలిగాయి. దాదాపు నాలుగైదు గంటలకు పైగా కొనసాగిన ఈ ఆపరేషన్ లో పెద్ద అడవి ఏనుగులను అడవుల వైపు తరిమివేయడంలో విజయవంతంఅయిన కుంకీ ఏనుగులు ఆ గుంపులో ఉన్న గున్న (చిన్న) ఏనుగు విషయంలో కొంత ఇబ్బంది పడ్డాయని, చివరకు అన్ని ఏనుగులను అడవుల వైపు మళ్లించడం తో ఆపరేషన్ విజయవంతం అయిందని అటవీ అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల అక్కడి సమీప గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పంటల్ని కాపాడుకునే ప్రయత్నంలో పొలాల వైపు వెళ్లిన రైతులపై కూడా దాడి చేసి చంపేస్తున్నాయి. ఈ క్రమంలో ఏనుగుల్ని కట్టడి చేయడానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకురావాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.. వెంటనే కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించి ఏనుగుల్ని తీసుకొచ్చారు. మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా పలమనేరు అడవి ప్రాంతంలో కుంకీ ఏనుగులు గస్తీ నిర్వహించాయి. పలమనేరు అడవిలో 8 ఏనుగుల గుంపు సంచారంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమ య్యారు. కృష్ణ, జయంత్, వినాయక్ అనే కుంకీ ఏనుగులను ఆ ప్రాంతానికి తరలించారుకుంకీ ఏనుగుల్ని తీసుకెళ్లారు.. శిక్షకులు వాటికి తగిన సూచనలు చేశారు. టేకుమంద ప్రాంతంలో ఏనుగుల గుంపు కనపడింది..పొలాల వైపు కుంకీ ఏనుగులు వాటిని పంట పొలాల వైపు రాకుండా అడ్డుకున్నాయి.. వాటిని అడవిలోకి మళ్లించాయి.

# తిరుమలపై అసత్యం ప్రచారం భూమనపై భానుప్రకాష్ రెడ్డి ఫైర్



**తిరుమల:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. (సోమవారం) తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని ఉద్ఘాటించారు భానుప్రకాష్ రెడ్డి.భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా..? అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీనేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాకినాడలో దారుణం

## భార్యభర్తలపై నాటు తుపాకీతో కాల్పులు



**కాకినాడ:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కొన్నేళ్లుగా సహజీవనం చేసిన మహిళ తిరిగి తన భర్త దగ్గరకు వెళ్లిపోవడంతో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. నాటు తుపాకీతో ఇద్దరిపై కాల్పులకు తెగపడ్డాడు. అసలేం జరిగిందంటే.పెదమల్లాపురానికి చెందిన ఓ మహిళ గతంలో నిందితుడితో సహజీవనం చేసింది. అయితే, ఇటీవల ఆమె మళ్లీ తన మొదటి భర్త వద్దకు వెళ్లిపోయింది. దీంతో నిందితుడు ఆమెపై ద్వేషం పెంచుకున్నాడు. ఈ క్రమంలో, శనివారం రాత్రి దుండగుడు వీరి ఇంట్లోకి ప్రవేశించి భార్యభర్తలపై నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు.ఈ ఘటనలో భార్యాభర్తలిద్దరికీ స్వల్పగాయాలు అయ్యాయి. గాయాలైన వారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన వైద్యులు వారికి ప్రాణాపాయం లేదని తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపుతోంది.

# టీడీపీ ఎమ్మెల్యే రాసలీలు



**గుంటూరు:** ఆంధ్రప్రదేశ్‌లోని అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే రాసలీల వీడియో వైరల్‌గా మారింది. గుంటూరు తూర్పు టీడీపీ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్.. గతంలో కార్పొరేటర్ పదవికి పోటీ చేసిన ఓ మహిళతో రొమాంటిక్‌గా సైగలు చేస్తూ మాట్లాడుతున్నట్లు ఆ వీడియోలో కనిపించింది.ఆ మహిళ రైలులో ప్రయాణిస్తుండగా ఎమ్మెల్యే నసీర్ తన కార్యాలయంలో ఉండి వీడియో కాల్‌చేసి మాట్లాడినట్లు స్పష్టమైంది. ప్రజాప్రతినిధిగా ఉన్న ఆయన మహిళ పట్ల వ్యవహరించిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వీడియోలో ఆడియో వినపడకపోయినా ఎమ్మెల్యే సైగలు, హావభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కాగా, గతంలో కూడా టీడీపీకి చెందిన ఓ ఎమ్మెల్యే రాసలీలకు సంబంధించిన వీడియో లీక్ అయిన విషయం తెలిసిందే. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో రాసలీలల్లో పాల్గొంటున్న వీడియో ఇంటర్‌నెట్‌లో హల్‌చల్ చేసింది. చెల్లి అంటూనే తనపై మూడుసార్లు లైంగికంగా దాడికి పాల్పడినట్లు ఆయనపై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఇద్దరం కలిసి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్నామని, పార్టీ కార్యక్రమాల్లో పరిచయమై తన ఫోన్ నంబర్ తీసుకున్నాడని పేర్కొంది. పదేపదే ఫోన్ చేసేవాడని, లైంగిక వాంఛ తీర్చకుంటే కుంటుంబాన్ని అంతం చేస్తానని బెదిరించాడని వెల్లడించింది.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలం :** భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న వారికి ఈవో శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రంతో సత్కరించారు. అలాగే స్వామి, అమ్మవార్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు ఈవో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు దర్శనాల ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా.. ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మెదక్ టుడే
MEDAK TODAY
మంగళవారం, ఆగస్టు 05 2025

# రాహుల్‌పై పరువునష్టం కేసులో సుప్రీం స్టే అయితే ఆ వ్యాఖ్యలపై మాత్రం ఆగ్రహం

భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది' అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారు? 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసు?' అని రాహుల్ గాంధీని ఉద్దేశించి ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్




ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్ రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది.దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరటనిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ బాధ్యతాయుతంగాఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# రెండు ఓటరు కార్డుల వివాదం తేజస్విపై ఫిర్యాదు



**పాట్నా:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరు కార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్ రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు.బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్-నవంబర్‌లో జరగాల్సి ఉండగా ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఈసీ ఆగస్టు 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వి యాదవ్ గత శనివారంనాడు మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడీని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బిహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీలోని 204వ పోలీస్ స్టేషన్‌లో సీరియల్ నెంబర్ 416లో తేజస్వి పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ 0456228 అని తెలిపింది. అయితే తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబర్ 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది.రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బీజేపీ తప్పుపట్టడంతో ఈసీ స్పందించింది. తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వికి ఇచ్చిన నోటీసులో ఈసీ కోరింది. వివరాలు అందజేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.

# 2000 చ.కిలోమీటర్ల భూమి చైనా ఆక్రమించినట్లు మీకెలా తెలుసు రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు సీరియస్

**న్యూఢిల్లీ:** భారత భూభాగంలోని రెండు వేల చదరపు కిలోమీటర్ల భూమిని చైనా ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ గతంలో వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దానిపై ఇవాళ సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. మన భూమిని చైనా ఆక్రమించినట్లు మీకెలా తెలుసు అని కోర్టు అడిగింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాషితో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ వాదనలు చేపట్టింది. అయితే క్రిమినల్ పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది.భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్ గాంధీ తన సోషల్ మీడియాలో కొన్ని ఆరోపణలు చేశారు. రెండువేల చదరపు కిలోమీటర్ల నేలను చైనాకు సరెండర్ చేసినట్లు ఆరోపించారు. గల్వాన్ ఘర్షణ తర్వాత ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు ఆయన అన్నారు. ప్రధాని మోదీ, ప్రభుత్వం ఆ భూమిని సరెండర్ చేసినట్లు ఆరోపించారు. అయితే భారత్‌కు చెందిన రెండువేల చదరపు కిలోమీటర్ల నేలను చైనా ఆక్రమించినట్లు మీకు ఎలా తెలుసు అని కోర్టు ప్రశ్నించింది. ఒకవేళ మీరు నిజమైన భారతీయుడే అయితే, మీరు ఇలాంటివి చెప్పేవారు కాదని జస్టిస్ దత్త పేర్కొన్నారు. ఆక్రమణ సమయంలో మీరు అక్కడ ఉన్నారా, లేక మీ దగ్గర ఏదైనా విశ్వసనీయ సమాచారం ఉందా అని రాహుల్ గాంధీని



ప్రశ్నించారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. ఈ విషయాలను మాట్లాడలేనప్పుడు, అతను ఎలా ప్రతిపక్ష నేత అవుతారని సింఘ్వీ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్ బోర్డర్‌లో భారతీయ ఆర్మీని చైనీస్ సైనికులు కొడుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఎందుకు చేస్తున్నారని, ఆ అంశాలను ఎందుకు పార్లమెంట్‌లో ప్రశ్నించడంలేదని కోర్టు చెప్పింది. 19(1)(ఏ) భావ స్వేచ్ఛ హక్కు ఉంది కదా అని సోషల్ మీడియాలో ప్రశ్నించడం కాదు అని, బోర్డర్ అంశంపై పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడడం లేదని కోర్టు రాహుల్‌ను నిలదీసింది. రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు వేసి వేధించడం సరికాదు అని సింఘ్వీ అన్నారు. దీంతో క్రిమినల్ ప్రోసీడింగ్స్‌పై సుప్రీం స్టే ఇచ్చింది. మూడు వారాల తర్వాత మళ్లీ ఈ కేసులో వాదనలు జరపనున్నారు.రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు జారీ చేసింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంను ఆశ్రయించారు. రాహుల్‌పై లాయర్ వివేక్ తివారీ కేసు దాఖలు చేశారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాత్సవ్ తరపున కేసు ఫైలైంది. గల్వా న్ ఘర్షణపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతీయ సైనిక బలగాలను నిర్వీర్యం చేస్తున్నట్లు ఉందని కేసులో ఆరోపించారు.

# మతమార్పిడికి నిరాకరించిందని గొంతుకోసి చంపిన ప్రియుడు



**మధ్యప్రదేశ్:** మతమార్పిడికి నిరాకరించిందనే కోపంతో ఓ యువకుడు ప్రియురాలిని హత్య చేసిన ఉదంతం సంచలనం రేపుతోంది. పెళ్లి విషయం గురించి ప్రియురాలితో మాట్లాడుతూనే హఠాత్తుగా కత్తి తీసి ఆమె గొంతు కోశాడు. అనంతరం చనిపోయేవరకూ పలుమార్లు పొడిచి చంపాడు. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారాలో జరిగిన ఈ దుర్ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మధ్యప్రదేశ్ అంతటా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ హత్యోదంతం నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారా గ్రామంలో చోటుచేసుకుంది. భాగ్య శ్రీ నామ్‌దేవ్ ధనుక్(35) అనే మహిళను ఇస్లాం మతంలోకి మారమని ఆమె ప్రియుడు షేక్ రయీస్ (42) ఒత్తిడి చేశాడు. బాధితురాలి ఇంట్లోనే ఈ విషయమై ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. రయీస్ ఎంత ప్రయత్నించినప్పటికీ భాగ్య శ్రీ ఒప్పుకోలేదు. దీంతో రెచ్చిపోయిన రయీస్ కత్తితో ఆమె గొంతు కోసి చంపాడు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కొన్ని గంటల్లోనే పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.బాధితురాలి సోదరి సుభద్ర బాయి చెప్పిన వివరాల ప్రకారం, 'రయీస్ చాలా కాలంగా వివాహం, మత మార్పిడి కోసం నా చెల్లెలిపై ఒత్తిడి తెస్తున్నాడు. చాలా సార్లు ఆమె జుట్టు పట్టుకుని కొట్టేవాడు. శారీరకంగా హింసించేవాడు. ఎంత బలవంతం చేసినప్పటికీ నా సోదరి మతమార్పిడికి నిరాకరించింది. దీంతో రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోకి వచ్చినపుడు ఆమె గొంతు కోసి చంపేశాడు'.హత్య గురించి సమాచారం అందిన వెంటనే బుర్హాన్‌పూర్ ఎస్పీ దేవేంద్ర కుమార్ పాటిదార్, ఏఎస్పీ ఏఎస్ కనేష్ నేపానగర్‌కు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమిక దర్యా ప్తు అనంతరం నిందితుడిపై హత్య, దారుణం సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కస్టడీ విధించారు.

# శ్రీకృష్ణుడే మొదటి రాయబారి సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** బృందావనంలోని శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీంకోర్టు సోమవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'శ్రీకృష్ణుడే మొదటి రాయబారి' అని పేర్కొంది. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు ప్రయత్నించాలని సూచించింది.ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో టెంపుల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అయితే దీన్ని టెంపుల్ ట్రస్టు సవాలు చేసింది. దీనిపై విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సుప్రీంకోర్టు ప్రస్తావించింది. 'శ్రీకృష్ణుడే మొదటి రాయబారి. దయచేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి' అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి, టెంపుల్ ట్రస్టుకు మధ్య సమస్య పరిష్కారానికి కమిటీని ప్రతిపాదించింది. ఆర్డినెన్స్ ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. యూపీ ప్రభుత్వ ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును



ఆదేశించింది.కాగా, కారిడార్ రీడవలప్‌మెంట్ కోసం ప్రైవేటు ఓనర్లకు పరిహారం చెల్లించి ఎందుకు భూములను సేకరించరాదని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటే చట్టప్ర కారం చేయడానికి అడ్డేము ంటు ందని ప్రశ్నిం చింది. గత మేలో కూడా సుప్రీంకోర్టు యూపీ సర్కార్‌ను ప్రశ్నించింది. టెంపుల్ మేనిజిమెంట్‌పై రెండు ప్రైవేటు పార్టీల మధ్య లిటిగేషన్ ఉండగా యూపీ ప్రభుత్వం ఎందుకు హైజాక్ చేయాలని చూస్తోందని నిలదీసింది. 2022లో జన్మాష్టమి ఉత్సవాల్లో తొక్కిసలాట తరహా ఘటన చోటుచేసుకుని ఇద్దరు భక్తులు మరణించడంతో ఆలయ రీడవలప్‌మె ంట్‌కు డిమాండ్లు వచ్చాయి. క్రౌడ్ ప్రెజర్, భద్రత దృష్ట్యా కారిడార్‌ను అభివృద్ధి చేయాలని 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ హైకోర్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రీ షెడ్యూలింగ్ కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరణ



**ఢిల్లీ:** లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడారు. ఎంపీ చామల అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశం పరిశీలిస్తామని పంకజ్ చౌదరి తెలిపారు. రుణాల చెల్లింపు రీ షెడ్యూల్ మార్పు చేస్తే, ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని గుర్తుచేశారు కేంద్రమంత్రి పంకజ్ చౌదరి.కాళేశ్వరం ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లో రుణాలు ఇచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. పీఎఫ్సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ లాంటి వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయని.. వారికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు. రుణాల చెల్లింపు షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు తగ్గుతుందని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నది: ప్రశాంత్ కిషోర్

**పాట్నా:** ఓటర్ల జాబితా నుంచి ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగిస్తున్నదని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అయితే ఓటర్ జాబితాలో పేర్లు ఉన్న వారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, సీఎం నితీశ్ కుమార్‌ను తొలగించడానికి సరిపోతారని అన్నారు. ఆదివారం ఏఎన్ఐతో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై మండిపడ్డారు. మాట్లాడటానికి ఏ సమస్యలు ఆయనకు కనిపించలేదని, అందుకే ముసాయిదా ఓటర్ల జాబితాలో తన పేరు లేదని తేజస్వీ యాదవ్ అంటున్నారని విమర్శించారు.కాగా, ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నదని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అయితే ఎంతమంది పేర్లు తొలగిస్తారని



ప్రశ్నించారు. అయినప్పటికీ బీహార్‌లో బీజేపీ, నితీశ్ కుమార్‌ను తొలగించడానికి జాబితాలో ఉన్న ఓటర్లు సరిపోతారని తెలిపారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై మండిపడ్డారు. మాట్లాడటానికి ఏ సమస్యలు ఆయనకు కనిపించలేదని,జాబితాలో పేర్లు లేని వారు ఈసీతో పోరాడుతారని అన్నారు.మరోవైపు ఢిల్లీలో బీహార్ ప్రజలను రాహుల్ గాంధీ 'ఎగతాళి' చేస్తున్నారని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అలాగే పలు రాష్ట్రాల్లో బీహారీలపై దాడి జరిగినప్పుడు ఆయన ఖండించకపోగా ఉదాసీనత చూపిస్తున్నారని విమర్శించారు.


# రఘురామ కేసులో మరో కీలక పరిణామం

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. బౌల్డర్‌హిల్స్‌లో ఉన్న రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ.



హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా 'వై' క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్ధంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది ధర్మాసనం. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# భర్త ఆదాయాన్ని భార్య తెలుసుకోవచ్చు




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 04:** తన భర్త వాస్తవ ఆర్థిక పరిస్థితిని బ్యాంకు అధికారుల ద్వారా భార్య తెలుసుకోవచ్చునని ఢిల్లీ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. ఈ మేరకు జస్టిస్ రవీంద్ర దుడేజా 11 పేజీల తీర్పును ఇచ్చారు. క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ 311 అనుసరించి ఆయన పైవిధంగా తీర్పు ఇచ్చారు. గతంలో ఇదే అంశంపై ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అయితే ఆమె అభ్యర్థనను ఫ్యామిలీ కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఢిల్లీ హైకోర్టును ఆమె ఆశ్రయించారు.ఈ కేసులో తీర్పుపై జస్టిస్ రవీంద్ర దుడేజా స్పందిస్తూ.. పిటిషనర్ కోరిన సాక్ష్యాలు, పత్రాలు చూపక పోవడం అసంబద్ధమైన అంశమని వ్యాఖ్యానించారు. ఇవి భార్య భరణానికి సంబంధించి.. ప్రత్యక్ష ప్రభావాన్ని నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. భర్తలు తరచుగా తమ వాస్తవ ఆదాయాలను భార్యల వద్ద గోప్యంగా ఉంచి.. భరణ బాధ్యతలను ఎగవేస్తుంటారని అభిప్రాయపడ్డారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నప్పుడు.. చాలా సార్లు భర్తలు తమ వాస్తవ ఆదాయాన్ని చూపించకుండా ఉంటారని వివరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..